నుండి
శ్రీ. పి. చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
మెప్మా, గుంటూరు.

వరకు
అన్ని జిల్లాల పథక సంచాలకులకు,
పథక అధికారి వి.యం.సి. వారికి

Letter Roc. No.:11022(35)/2/2018.తేది.30 .08.2019

ఆర్యా,

విషయము:- మెప్మా – జీవనోపాధుల విభాగము – బ్రాండింగ్ ప్రమోషన్ చేయుట కొరకు ఫాలో అప్ కార్యక్రమాలపై - మార్గదర్శకాలు జారీ చేయుట – గురించి.

*****

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అద్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు గుర్తింపునిచ్చి, మార్కెటింగ్, సరైన ధర లభించాలని ఉద్దేశ్యంతో గౌరవ మిషన్ డైరెక్టర్ వారి ఆదేశముల ప్రకారం మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులను అందంగా ఆకర్షనీయంగా, తయారు చేసి మంచి ప్యాకింగ్, డిజైన్ తో మార్కెటింగ్ చేయాలని సంకల్పించి మెప్మా వారు టెక్నికల్ సపోర్ట్ కోసం APPC అనే సంస్థను ఎన్నుకొని వారి ద్వారా "బ్రాండింగ్" పై పూర్తి స్థాయి అవగాహన కార్యక్రమాలు అన్ని జిల్లాలనందు నిర్వహించటం జరిగింది. కనుక PDగారి పర్యవేక్షణలో CMMలు సెప్టెంబర్ లో ULB వైజ్ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి మహిళలకు పూర్తి స్థాయి అవగాహనను కల్పించాలి.

మెప్మా ద్వారా తయారు చేసిన ఉత్పత్తులన్నింటికీ ఇకపై "నారీ" బ్రాండ్ నేమ్ ఇవ్వబడుతుంది. ముఖ్యంగా మహిళలు 5 రంగాలలో ఉత్పత్తులు తయారుచేస్తున్నట్లు సర్వేలో తెలిసింది. ఈ 5 రంగాలలో ఉన్న ప్రొడక్ట్స్ కు ఒక్కొక్క దానికి ఒక పేరు, లోగో ఇవ్వడం జరిగింది. అవి:-

1. వస్త్రాలు, జ్యూట్ కి సంభందించి - వస్త్ర.
2. ఆభరణాలు - స్వర్ణ.
3. ఆహార పదార్థములు - రుచి.
4. హస్తకళలకు - హస్తకళ.
5. ఆయుర్వేద ఉత్పత్తులకు - సహజ అని బ్రాండ్ పేర్లు నిర్ణయించడం జరిగింది.

Scanned by CamScanner

ఇందులో భాగంగా పై ఉత్పత్తులకు సంభందించిన పూర్తి సమాచారమంతటిని మహిళలకు అందించుటకు గాను APPC వారు పై లోగోస్, లేబుల్స్, ప్యాకింగ్ కవర్లు, విజిటింగ్ కార్డులు మరియు లెటర్ ప్యాడ్స్ తదితరవన్ని మెప్మా వెబ్ సైట్ నందు పొందుపరచటం జరిగింది. దీనికి గాను మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులన్నింటికీ MECCల ద్వారా వారికీ అవసరమైన లోగోస్, లేబుల్స్, ప్యాకింగ్ కవర్లు, విజిటింగ్ కార్డులు మరియు లెటర్ ప్యాడ్స్ మొదలగునవి కావలిసిన వారందరూ మెప్మా వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకొని సంభందిత ప్రింటర్ వారికీ ఆర్డర్ చేసుకొని ప్రింట్ చేసుకోవాలి. దానికి అయ్యే ఖర్చు మొత్తము సంభందింత మహిళా పరిశ్రామికురాళ్లే బరించాలి. ఫెసిలిటేషన్ మాత్రమే MECCలు చెయ్యాలి. అక్టోబర్ నెలలో 2వ ఫేజ్ లో భాగంగా ఫాలో అప్ వర్క్ షాప్స్ నిర్వహించటం జరుగుతుంది. ఈ వర్క్ షాప్ నందు ఎంతమంది మహిళలు ఏవేమి (లోగోస్, లేబుల్స్, ప్యాకింగ్ కవర్లు, విజిటింగ్ కార్డులు మరియు లెటర్ ప్యాడ్స్ మొదలగునవి) వాడుతున్నారో చర్చలు చెయ్యటం జరుగుతుంది. కనుక తప్పనిసరిగా ప్రతిఒక్కరు ఉపయోగించాలి. ఈ కార్యక్రమాన్ని అంతటిని PD ఆధ్వర్యంలో DMC-LH పర్యవేక్షించుకోవలెను. ఆసక్తి గల ప్రతి మహిళా బ్రాండింగ్ కొలేటరల్ వాడేటట్లు చూడవలెను.

ప్రాజెక్ట్ డైరెక్టర్ వారు బ్రాండింగ్ పై ప్రతి వారమునకు ఒకసారి సంభందిత సిబ్బందితో రివ్యూ చేసుకొని మహిలందరికి ఈకొలేటరల్ ను అందేటట్లు భాద్యత వహించాలి.

కావున పధక సంచాలకులందరు పైన సూచించిన విధి విధానాలను పాటిస్తూ బ్రాండింగ్ ప్రమోషన్ విజయవంతంగా జరిగేటట్లు తగిన చర్యలు తీసుకోనవలసినదిగా సూచించడమైనది.

భవదీయ

మిషన్ డైరెక్టర్,

మెప్మా, గుంటూరు

Scanned by CamScanner